మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 207
పేజీలు : 3

బుధవారం 25 ఫిబ్రవరి, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

డిజిటల్ మీడియా మిత్రులకు ఆహ్వానం
కేంద్ర ప్రభుత్వం రూపొందించిన
డిజిటల్ మీడియా ఇతిక్స్ కోడ్ 2021
అమలు కోసం, మన ఆత్మ గౌరవం కోసం,
జర్నలిస్టులుగా గుర్తింపు కోసం,
ఖమ్మం గడ్డ నుండి ఉద్యమానికి కార్యాచరణ చేద్దాం
సమిష్టిగా చర్చించి
కార్యక్రమం రూపొందిద్దాం
ఇట్లు
టీ-మీడియా కుటుంబం
తెలుగు డిజిటల్
సెల్ : 8919710365

# నేటినుండి తెలంగాణ ఇంటర్ పరీక్షలు

## ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన అనుమతి








### 9,97,075 మంది విద్యార్థులు హాజరు

**టి మీడియా, ఫిబ్రవరి 24,హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాయనున్న విద్యార్థులకు బోర్డ్ గుడ్‌న్యూస్ చెప్పింది. 'ఒక నిమిషం నిబంధన' వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని, ఐదు నిమిషాల వరకు ఆలస్యంగా వచ్చిన వారికి కూడా అనుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. పరీక్షలు ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయి. విద్యార్థులను ఉదయం 9.05 గంటల వరకు కేంద్రాలలోకి అనుమతిస్తారు. అయినప్పటికీ, చివరి నిమిషం వరకు ఆలస్యం చేయకుండా ముందుగానే కేంద్రానికి చేరుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులకు సూచించారు. తెలంగాణలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జూనియర్ కాలేజీలు సిలబస్ పూర్తి చేశాయని సంబంధిత అధికారులు తెలిపారు. హాల్ టికెట్ల జారీపై వచ్చిన సందేహాలకు కూడా స్పష్టత ఇచ్చినట్లు ఇంటర్ బోర్డు వెల్లడించింది. తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కార్యదర్శి, ఐఏఎస్ అధికారి కృష్ణాదిత్య ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసేలా ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టిందన్నారు. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు షెడ్యూల్ ప్రకటించారు.

**- అధిక సెంటర్లు**

ఈసారి మొత్తం 9,97,075 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. అందులో ప్రథమ సంవత్సరం నుంచి 4,89,126 మంది, ద్వితీయ సంవత్సరం నుంచి 5,07,949 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 863 ప్రైవేట్ కాలేజీలు, 404 ప్రభుత్వ కళాశాలలు, 221 ఎయిడెడ్ కాలేజీలు, మరో 7 ఇతర విద్యాసంస్థలను పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేశారు. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ప్రైవేట్ కాలేజీల్లో అధిక సంఖ్యలో సెంటర్లు ఏర్పాటు చేశారు.

**-సీసీ కెమెరా నిఘా..**

మాస్ కాపీయింగ్‌ను అరికట్టేందుకు అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటి పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బందిని నియమించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి కనీసం అరగంట ముందే చేరుకోవాలని సూచించారు.

**- ఒక నిమిషం నిబంధన తొలగింపు**

అలాగే 'ఒక నిమిషం నిబంధన' వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని, ఐదు నిమిషాల వరకు ఆలస్యంగా వచ్చిన వారికి కూడా అనుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. పరీక్షలు ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయి. విద్యార్థులను ఉదయం 9.05 గంటల వరకు కేంద్రాలలోకి అనుమతిస్తారు. అయినప్పటికీ, చివరి నిమిషం వరకు ఆలస్యం చేయకుండా ముందుగానే కేంద్రానికి చేరుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులకు సూచించారు. మధ్యాహ్నం 12 గంటల వరకు, పరీక్ష పూర్తి అయినప్పటికీ, విద్యార్థులను బయటకు పంపరాదని స్పష్టం చేశారు. అలాగే ప్రశ్నాపత్రాలు కూడా ఆ సమయం వరకు బయటకు తీసుకెళ్లరాదని తెలిపారు.ఫీజులు చెల్లించలేదనే కారణంతో ఎవరూ ఇబ్బంది పడకూడదని, ప్రతి విద్యార్థికి హాల్ టికెట్ అందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టామని కార్యదర్శి తెలిపారు. విద్యార్థులు ధైర్యంగా, నిశ్చింతగా పరీక్షలకు హాజరవాలని బోర్డు కోరింది.

# తెలంగాణలో మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు

### కేంద్రంలో రిజర్వేషన్ల అంశం తేలాకే ముందుకు

**టి మీడియా, ఫిబ్రవరి 24,హైదరాబాద్ బ్యూరో :**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అధికార కాంగ్రెస్? పార్టీ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా బీసీలకు కేటాయిస్తామన్న రిజర్వేషన్ల కల్పనపై కేంద్ర ప్రభుత్వం ఏదో ఒకటి తేల్చిన తర్వాతే మండల, జిల్లా పరిషత్? ఎన్నికలకు వెళ్లే యోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.



**- ఈ ఎన్నికల్లోనూ సత్తా చాటాలి**

మంత్రివర్గ సమావేశంలో అధికారిక ఎజెండాపై పరిషత్? ఎన్నికలతో పాటు మరికొన్ని రాజకీయ అంశాలపై చర్చలు జరిపినట్లు తెలిసింది. బీసీ రిజర్వేషన్ల అంశంపై అసెంబ్లీ తీర్మానాన్ని, బిల్లును కేంద్రానికి పంపింది. దీనిపై కేంద్రం ఏం నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలని. అప్పటి వరకు జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు నిర్వహించకుండా వేచి చూద్దామని సీఎం రేవంత్? ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై రాష్ట్ర మంత్రులు, ఇతర నాయకులు సీఎం మాటలకు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. తెలంగాణలోని మున్సిపల్? ఎన్నికల్లో కాంగ్రెస్? ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పరిషత్? ఎన్నికల్లోనూ అదే జోరు, ఉత్సాహాన్ని కొనసాగించేలా మంత్రులంతా ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించినట్లు సమాచారం.

**- సంక్షేమ కార్యక్రమాలపై నివేదిక**

రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెల 3 నుంచి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం (జూన్? 2) వరకు ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని చర్చించినట్లు తెలిసింది. ప్రతి ప్రభుత్వ శాఖలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నివేదిక తయారు చేయాలని సూచించినట్లు తెలిసింది. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా ఈ కార్యక్రమాలు రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించినట్లు పార్టీ వర్గాల సమాచారం.

**- మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు**

సీఎస్? రామకృష్ణారావు దీనిపై వివరాలను మంత్రివర్గానికి ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ నివేదికలను పరిశీలించి ఎలాంటి కార్యక్రమాలను ఏ రకంగా చేపట్టాలో అధ్యయనం చేయాలని మంత్రులు ఉత్తమ్ ?కుమార్? రెడ్డి, శ్రీధర్ ?బాబు, పొంగులేటి శ్రీ ని వా స్ రెడ్డిలతో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. రానున్న మంత్రివర్గ సమావేశానికి ఈ ఉపసంఘం నివేదికను తయారు చేసి ఇవ్వాలని సూచించనట్లు తెలిసింది.

**- కేంద్రం సమాధానానికి ఎదురుచూపు**

తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి బిల్లులు ఆమోదం పొందినప్పటికీ ఈ బిల్లు చట్టరూపం దాల్చేందుకు రాష్ట్రపతికి చేరింది. బీసీలకు విద్య, ఉద్యోగ, ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్? కల్పించాలనేదే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. అయితే దీనికి రాష్ట్రపతి ఇంకా ఆమోదముద్ర వేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేసేందుకు ప్రయత్నించినా హైకోర్టు స్టే ఇచ్చింది. దీంతో ఈ ప్రక్రియ మరింత కష్టంగా మారింది.

**- మున్సిపల్ ఎన్నికల తరహాలోనే పరిషత్ ఎన్నికలు**

ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస పార్టీ సత్తా చాటింది. 84 సీట్లను కాంగ్రెస్? కైవసం చేసుకోగా, బీఆర్?ఎస్? 17 స్థానాలతో సరిపెట్టుకుంది. అయితే బీజేపీ కేవలం ఒకే స్థానంలో విజయం సాధించింది. మరో మూడు చోట్ల స్వతంత్ర అభ్యర్థులు ఛైర్మన్లుగా ఎన్నికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలకు ఫిబ్రవరి 11న ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల ఫలితాలు వచ్చే సమయానికి 90 స్థానాల్లో వివిధ పార్టీలు స్పష్టమైన మెజారిటీ కనబరచగా, 36 స్థానాల్లో హంగ్? పరిస్థితి నెలకొంది. వివిధ పార్టీల మధ్య పొత్తులు ఏర్పడంతో, స్వతంత్ర అభ్యర్థుల మద్దతు వల్ల చాలా చోట్ల ఛైర్? పర్సన్లు ఎన్నికయ్యారు. ఈ రకంగా మున్సిపాలిటీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్? జిల్లా పరిషత్? ఎన్నికల్లోనూ తన బలాన్ని నిరూపించేందుకు అడుగులు వేస్తోంది.

# పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- సీఎస్ రామకృష్ణ రావు
- ప్రతి కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది






**టీ మీడియా, ఫిబ్రవరి 24, హైదరాబాద్ బ్యూరో:**

ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను రాష్ట్రంలో పకడ్బందీగా నిర్వహించాలని సి.ఎస్. కే రామకృష్ణారావుసంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సీఎస్, అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ కె. రామకృష్ణ రావు మాట్లాడుతూ,లి పరీక్షలు ఎటువంటి రిమార్కులు లేకుండా, సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశ ద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అధికారులతో మాట్లాడుతూ, పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా బందోబస్తు తో పటిష్టంగా చేపట్టాలన్నారు. సిబ్బందికి కావాల్సిన అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల రవాణాకు ఆర్టీసీ బస్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ మినహాయించి, ఏ ఒక్కరికి మొబైల్ ఫోన్ పరీక్షా కేంద్రాల లోకి అనుమతించవద్దని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రంలోకి ఎటువంటి ఎలాక్ట్రానిక్ పరికరాలు, వాచ్ లకు అనుమతి లేదన్నారు. పరీక్షకు గంట ముందు వాష్ రూం లు సానిటేషన్ చేపట్టి, క్షున్నంగా తనిఖీలు చేసి, ఎటువంటి అనుమానిత వస్తువులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి సరఫరా ఉండాలని, అంతరాయంలేని విద్యుత్ అందించాలని, పారిశుధ్య చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు సరిపడ బెంచీలు, ఫర్నీచర్ ఉండాలని, కనీస సౌకర్యాల కల్పన చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రామారావు, జిల్లా రవాణాశాఖ అధికారి జగదీష్, టిజి ఆర్టీసీ ఆర్ఎం వెంకన్న, మునిసిపల్ కమిషనర్లు మునవర్ అలీ, గురులింగం, సంపత్ కుమార్, రామ్ దుర్గారెడ్డి, నర్సింహా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డీజీపీ ముందు లొంగిపోయిన దేవ్ జీ

### ఇంకా అజ్ఞాతంలో 11 మంది మావోయిస్టులు

**టీ మీడియా, ఫిబ్రవరి 24,హైదరాబాద్:**



మావోయిస్ట్ రహిత రాష్ట్రంగా తెలంగాణను మార్చాలన్న రేవంత్ సర్కార్ లక్ష్యం దాదాపుగా నెరవేరింది. డీజీపీ శివధర్ రెడ్డి ముందు నలుగురు కీలక మావోయిస్ట్ అగ్రనేతలు లొంగిపోయారు. దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డి, బడే చొక్కారావు అలియాస్ దామోదర్, నున్నే నరసింహా రెడ్డి డీజీపీ ముందు లొంగిపోయారు.దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి ప్రస్తుతం మావోయిస్ట్ పార్టీ సెక్రటరీగా ఉన్నారు. ఈ కీలక నేతల లొంగుబాటుతో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ వేదికగా తెలంగాణలో మావోల ప్రస్థానానికి ముగింపు పలికినట్లయింది. అజ్ఞాతం వీడిన మావోయిస్టులకు డీజీపీ శివధర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.1982లో దేవ్ జీ నక్సలిజంలోకి వెళ్లాడని.. ఇప్పటిదాకా 590 మంది మావోయిస్టులు లొంగిపోయారని డీజీపీ వెల్లడించారు. ఇంకా.. 11 మంది అజ్ఞాతంలో ఉన్నారని డీజీపీ తెలిపారు. అండర్ గ్రౌండ్ లో ఉన్నవాళ్లు జన జీవన స్రవంతిలోకి రావాలని డీజీపీ పిలుపునిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం ఇస్తామని డీజీపీ తెలిపారు.గణపతి అడవుల్లో లేడని.. బయట ఉన్నాడని డీజీపీ చెప్పడం గమనార్హం. పసునూరి నరహరి జార్ఖండ్ లో పనిచేస్తున్నాడని చెప్పారు. జోడె రత్నాభాయ్ అలియాస్ సుజాత లొంగిపోవాలని డీజీపీ పిలుపునిచ్చారు.తిప్పిరి తిరుపతి జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన వ్యక్తి. కోరుట్లలో ప్రాథమిక విద్య, కరీంనగర్‌లో ఇంటర్ విద్యాభ్యాసం పూర్తి చేశారు. ఇంటర్ చేసేటపుడు విప్లవ రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యారు.కరీంనగర్, కోరుట్ల ఆర్ఎస్‌యూ అధ్యక్షుడిగా పనిచేశాడు ,1978లో జగిత్యాల జైత్రయాత్రతో తిరుపతి ఆకర్షితుడయ్యాడు.1982లో సీపీఐఎంఎల్ పీపుల్స్ వార్‌లో తిరుపతి చేరాడు ,1984లో గణపతి సూచనలతో మల్లా రాజిరెడ్డి, తిరుపతి దండకారణ్యానికి వెళ్లారు,మహారాష్ట్ర దండకారణ్యంలో దేవ్‌జీ అజ్ఞాత జీవితం గడిపారు.తిరుపతి గడ్చిరోలి జిల్లా కార్యదర్శిగా దేవ్‌జీ పనిచేశాడు .2001లో సెంట్రల్ కమిటీ కార్యదర్శిగా దేవ్‌జీ పదోన్నతి పొందాడు.మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా దేవ్‌జీ నియమితుడయ్యాడు.2017లో సెంట్రల్ మిలిటరీ కమిషన్ పూర్తి ఇన్‌ఛార్జ్‌గా దేవ్‌జీ బాధ్యతలు చేపట్టాడు.మల్లోజుల వేణుగోపాల్ బయటకు వచ్చాక మావోయిస్టు అధికార ప్రతినిధిగా దేవ్‌జీ వ్యవహరించారు.పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ ఇన్‌ఛార్జ్‌గా దేవ్‌జీ వ్యవహరిస్తున్నారు.మల్లా రాజిరెడ్డి సెంట్రల్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్నారు.మల్లా రాజిరెడ్డి స్వస్థలం పెద్దపల్లి జిల్లా మంథని మం. శాస్త్రపల్లి గ్రామం.మల్లా రాజిరెడ్డిది వ్యవసాయ కుటుంబ నేపథ్యం.1975లో పెళ్లి తర్వాత భార్య రత్నమ్మతో అజ్ఞాతంలోకి వెళ్లారు.ఛత్తీస్‌గఢ్‌లో 1998లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో రత్నమ్మ చనిపోయారుమల్లా రాజిరెడ్డి.. 1974లో ఆర్ఎస్‌యూలో చేరారు .కిషన్‌జీ మావోయిస్టు సిద్ధాంతాల పట్ల మల్లా రాజిరెడ్డి ఆకర్షితుడయ్యారు .1980లో సీపీఐఎంఎల్ పీడబ్ల్యూ ప్రారంభించాక బొగ్గు గనుల ప్రాంతంలో ఉద్యమ నిర్మాణానికి కృషి చేశారు.



# పాల 'కల్తీ'-ఆహార భద్రతాధికారుల తనిఖీలు

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు

**టీ మీడియా, ఫిబ్రవరి 24,రాజమహేంద్రవరం :**
తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో జరిగిన కల్తీ పాల ఘటన రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలను భయాందోళనలకు గురి చేసింది. ఏకంగా ఊపిరి తీసే స్థాయిలో జరిగిన ఈ కల్తీ ఉదంతం కలవరం రేపుతోంది. అయితే మహానగరం విశాఖలో పరిస్థితి ఎలా ఉంది? అని ఎంతో మందిలో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు ఇటీవల సుమారు 40 ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.నాణ్యత ప్రమాణాలు సరిగ్గా పాటించని కొందరు అమ్మకందారులపైన పలు కేసులు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. వేరే రాష్ట్రాలనుంచి వచ్చిన కొన్ని ముఠాలు కల్తీ విధానాలు అనుసరిస్తూ, కృత్రిమంగా పాల ఉత్పత్తులు తయారు చేస్తున్నట్లు అధికారుల తనిఖీల్లో బయటపడింది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ఈ మోసగాళ్లు ఇళ్లు అద్దెకు తీసుకుని ఈ నిర్వాకానికి పాల్పడుతున్నట్లు తెలుస్తుంది.

**కల్తీకి అడ్డా**
అడ్డదారిలో డబ్బు సంపాదనకు మరిగిన కొందరు, కల్తీ నెయ్యి తయారు చేస్తూ విక్రయాలు సాగిస్తున్నారు. పూర్ణమార్కెట్? ప్రాంతంలో ఈ కార్యకలాపాలు చేపడతున్నట్లు బట్టబయలయ్యింది. వీళ్లు కొన్ని పాల పౌడర్‌ను డబ్బాల్లో వేసి వాటిల్లో పామాయిల్ కలిపి నిల్వ చేస్తున్నారు. తర్వాత ఆ మిశ్రమానికి పలు ప్రమాదకర రసాయనాలను కలిపి ఉంచుతున్నారు. ఆపై దాన్నంతటినీ ఒక ముద్దలా వచ్చాక ఆ పదార్థాన్ని వేడి చేస్తున్నారు. ఇంతే అసలు పాలే లేకుండా ఇలా వాళ్లు నెయ్యి తయారు చేసి సీలు ప్యాకింగ్‌తో విక్రయానికి సిద్ధం చేశారు.
కర్ణాటక నుంచి వచ్చిన కొందరు వ్యక్తులు ఈ విధంగా



కల్తీకి పాల్పడుతున్నట్లు ఆహార భద్రతాధికారులు తనిఖీల్లో అధికారులు గుర్తించినట్లు తెలిపారు. వీరి దగ్గర పెద్దమొత్తంలో పామాయిల్ ప్యాకెట్లు సహా కల్తీ ఉత్పత్తుల తయారీ కోసం వినియోగించే నిల్వ చేసిన ఇతర రసాయనాలు ఉన్నాయి. ఆ పదార్థాల నమూనాలను ప్రయోగశాలకు పంపగా వాళ్లు తయారు చేసిన పదార్థాలు సురక్షితం కాదని తేలింది. దీంతో ఈ ఉదంతానికి పాల్పడ్డ వారిపై కేసు నమోదు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. సదరు వ్యక్తులకు ఇప్పటికే నోటీసులు పంపారు.

**కల్తీ జరిగే ప్రమాదం**
మీ ఇంటికే వచ్చి పాలను ఇచ్చినప్పటికీ వాటిల్లోని కల్తీ జరిగే ప్రమాదం లేకపోలేదని ఆహార భద్రత అధికారులు హెచ్చరిస్తున్నారు. వివిధ హానికారక రసాయనాలతో కల్తీ పాలను తయారు చేయడమే కాకుండా వాటిని నిజమైన వాటిలా చూపించడానికి పాల పౌడర్లలో యూరియా కలుపుతున్నారు. కృత్రిమంగా తయారు చేసిన పాలు అనే సందేహం రాకుండా ఉండటానికి, అవే స్వచ్ఛమైన పాలు అని నమ్మించడానికి నురుగు వచ్చేలా కూడా చేస్తారని అధికారులు వివరిస్తున్నారు.పాల కల్తీ కేసులు విశాఖ నగరంలో ఇటీవల నమోదవ్వనప్పటికీ, ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. మధ్యవర్తులు రైతుల నుంచి కొనుగోలు చేసిన పాలను ఇంటింటికీ సరఫరా చేస్తారు. అలాంటి సందర్భాల్లో పాల నిల్వ కేంద్రాల్లో పలు రకమైన మోసాలకు పాల్పడే అవకాశం ఉన్నట్లు సమాచారం. విశాఖలో 85 శాతం మంది ప్యాకెట్ పాలే వినియోగిస్తున్నట్లు అధికార గణాంకాల్లో తెలిసింది.

**తనిఖీలు ముమ్మరం**
తూర్పు గోదావరి జిల్లాలో జరిగిన కల్తీ పాల వ్యవహారంతో అప్రమత్తమయినట్లు ఆహార భద్రత సహాయ తనిఖీ అధికారి కల్యాణచక్రవర్తి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో వారు విశాఖ, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల్లోని పాల సేకరణ కేంద్రాలు, నిల్వ పాయింట్ల నుంచి నమూనాలు సేకరించాలని తనిఖీ అధికారులను ఆదేశించామన్నారు. నిర్వహణ కేంద్రాల్లో శాస్త్రీయ పద్ధతులు సహా, శుభ్రత పాటిస్తున్నారా లేదా అనేది తనిఖీ చేస్తామని ఆహార భద్రత సహాయ తనిఖీ అధికారి పేర్కొన్నారు.అయోడిన్ వేస్తే పాలు నీలిరంగులోకి : పాలు చాలా చిక్కగా ఉండటానికి పిండి పదార్థాలు కలుపుతారన్నారు. పిండి పదార్థాలు కలిపారని అనుమానం వస్తే పాలలో అయోడిన్ వేస్తే పాలు మొత్తం కూడా నీలిరంగులోకి మారుతాయని తెలిపారు. పాలు చేతుల మధ్య నలిపితే ఉంటే పిండి బయట పడే అవకాశం ఉంటుందన్నారు.పాలు చిక్కదనం, వెన్నశాతం అధికంగా చూపించడం కోసం వెజిటేబుల్ ఆయిల్స్ కూడా కలుపుతారన్నారు. వెజిటేబుల్స్ ఆయిల్ కలిపితే పాలు చాలా జిడ్డుగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. పాలు టెస్ట్ చేసినప్పుడు ఏదైనా చేదు కనుక అనిపిస్తే ఖచ్చితంగా దాంట్లో వెజిటేబుల్ ఆయిల్స్ కలిసి ఉన్నట్లుగా భావించాలని అధికారులు తెలిపారు.



# పేద యువతులతో సెక్స్ రాకెట్

## భోపాల్ సిస్టర్స్ అరెస్ట్

**టీ మీడియా, ఫిబ్రవరి 24,భోపాల్ :**
బలవంతపు మత మార్పిడులు, సెక్స్ రాకెట్ నిర్వహణ వంటి పలు నేరాలకు పాల్పడుతున్న భోపాల్ సిస్టర్స్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఉద్యోగాల కోసం వచ్చే అమాయక యువతులను వేధిస్తూ, నేరాలకు పాల్పడుతున్న సిస్టర్స్‌ను అరెస్టు చేయగా, వారి ముఠా కోసం పోలీసులు గాలిస్తున్నారు. అరెస్టైన వారిని అఫ్రీన్, అఫ్రీన్, వారి అనుచరుడు చందన్ యాదవ్‌గా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్, భోపాల్‌లోని అబ్బాస్ నగర్లో అమ్రీన్, అఫ్రీన్ అనే అక్కా చెల్లెళ్లు స్థానిక మురికి వాడలో జీవించే వారు. వారిది పేద కుటుంబం.అయితే, ఇటీవల ఈ సిస్టర్స్ ఇద్దరూ భోపాల్‌లోని సాగర్ రాయల్ విల్లాస్‌లోని ఒక ఖరీదైన విల్లాలోకి మారారు. ఆర్థికంగా ఈ మార్పునకు కారణం వారు చేసిన నేరాలే. ఈ ఇద్దరిపై ఇటీవల ఇద్దరు మహిళలు వేర్వురుగా బాగ్ సెవానియా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రెండు ఫిర్యాదుల్ని పరిశీలించగా ఇద్దరు సిస్టర్స్‌పై, ఒకే తరహా నేరంపై ఉన్నాయి. దీంతో పోలీసులు ఈ కేసును ప్రత్యేకంగా తీసుకున్నారు. అమ్రీన్, అఫ్రీన్ సిస్టర్స్‌కు చందన్ యాదవ్ అనే యువకుడు తోడుగా ఉండేవాడు. ఈ ముగ్గురితోపాటు బిలాల్, చాను, యాసిర్ అనే ముగ్గురు కూడా ఒక ముఠాగా నేరాలకు పాల్పడ్డారు. ఒకటీ, రెండూ కాదు.. వీరు అనేక నేరాలకు పాల్పడ్డారు. పేద, హిందూ యువతులే వీరి లక్ష్యం. పేద యువతులకు ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించేవారు. తర్వాత వారిని డబ్బు పేరుతో ప్రలోభపెట్టి ధనవంతుల ఇండ్లకు, పబ్బులు, పార్టీలకు పంపించేవారు. అక్కడ అన్ని రకాల పనులు చేయించేవారు.అలాగే ఈ యువతులకు డ్రగ్స్ ఇచ్చి, వీరిపై అత్యాచారం, లైంగిక దాడులకు పాల్పడేవారు. అనంతరం వాటిని వీడియోలు, ఫొటోలు తీసి బెదిరించేవారు. ఇలా పలువురు ఈ సిస్టర్స్ అండ్ గ్యాంగ్ వలలో చిక్కుకున్నారు. అమ్మాయిల్ని లైంగికంగా వేధించడం, వీరితో సెక్స్ రాకెట్ నిర్వహించడంతోపాటు హిందూ యువతుల్ని బలవంతంగా ముస్లిం మతంలోకి మార్పించేవారు. ఇలా వారి చేతిలో బలైన వారిలో ఇద్దరు యువతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒక యువతి ఫిర్యాదు ప్రకారం.. బ్యూటీషియన్ పని చేసే ఆమెను ఉపాధి కల్పిస్తానని వీరి గ్యాంగ్ 2025 డిసెంబర్లో అహ్మదాబాద్ తీసుకెళ్లింది. అక్కడ అమ్రీన్ బంధువైన యాసిర్ ఆమెపై అత్యాచారం చేశాడు. తర్వాత బిలాల్, చాను అనే మరో ఇద్దరు కూడా దాడి చేశారు. భోపాల్‌కు చెందిన మరో యువతి అమ్రీన్ ఇంట్లో పని చేసేది. ఆమెపై చందన్ యాదవ్ అత్యాచారం చేశాడు. అలాగే ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తామని వారంతా ఆమెను బెదిరించారు. అలాగే ఇస్లాంలోకి మారాలని కూడా బలవంతం చేశారు.ఇస్లాంలోకి మారితే ధనవంతుడైన వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేస్తానని చెప్పాడు. ఈ రెండు ఘటనలపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు అమ్రీన్, అఫ్రీన్, చందన్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మిగతా నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. వీరి ఆర్థిక లావాదేవీలు, డిజిటల్, సోషల్ మీడియా కార్యకలాపాలపై ఆరా తీస్తున్నారు.

# ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేస్తున్నాడని..

- కుర్రాడిపై, అతని కుటుంబంపై సర్పంచ్ దాడి

**టీ మీడియా, ఫిబ్రవరి 24, నిజామాబాద్:**
నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం కాల్పోల్ తండాలో దారుణం జరిగింది. ఇన్?స్టాగ్రామ్?లో వీడియోలు చేస్తున్నాడని యువకుడిపై సర్పంచ్ రవి దాడి చేశాడు. మోపల్ మండలం కాల్పోల్ తండాలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మొదటగా ఇన్?స్టాగ్రామ్ రీల్ చేసిన జనార్ధన్?పై దాడి చేసిన సర్పంచ్.. ఆ తర్వాత జనార్ధన్ కుటుంబంపై కూడా దాడి



చేయడంతో తండాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.జనార్ధన్ అన్నయ్య అయిన.. శ్రీకాంత్, అమ్మ, పెద్దమ్మ, అక్కాచెల్లెళ్లపై కారం పోసి సర్పంచ్ రవి కుటుంబం దాడి చేసింది. ఈ దాడిలో జనార్ధన్ అన్న శ్రీకాంత్, చెల్లె, తల్లి బంధువులు తీవ్రంగా గాయపడ్డారు. సర్పంచ్ అరాచకంపై సీపీ సాయి చైతన్యకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.సర్పంచ్ దాడి వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. పాత కక్షల నేపథ్యంలో సర్పంచ్ కుటుంబం జనార్ధన్ కుటుంబంపై దాడి చేసి ఉండొచ్చనే అనుమానాన్ని పోలీసులు వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటన జరిగిన తండాకు వెళ్లిన పోలీసులు ప్రత్యక్ష సాక్షులను అడిగి ఈ ఘటన గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ రెండు కుటుంబాల మధ్య గతంలో ఏమైనా గొడవలు ఉన్నాయో.. లేదో.. గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.

# కార్మికులకు భద్రత వస్తువులు కరువు

- జీవితాలతో చెలగాటం

**టీ మీడియా, ఫిబ్రవరి 24, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా వనపర్తి మున్సిపాలిటీ లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రమాదకర పనులకు పురమాయిస్తున్న గుత్తేదారులు, అధికారులు కనీస రక్షణ ఉపకరణాలను అందించడం లేదు. కార్మికులకు భద్రత పరికరాలపై కనీస అవగాహన లేదు. అవగాహన కల్పించవలసిన అధికారులు అవగాహన కల్పించకుండా వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. పారిశుద్ధ్య కార్మికుల్లో చాలా మంది దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. పని ప్రదేశాల్లోని దుర్భర పరిస్థితులతో కార్మికులు మొత్తం 19 రకాల వ్యాధుల బారిన పడుతున్నారని వైద్య నిపుణులు చెబుతున్నారు. వారి సంక్షేమంపై ప్రభుత్వాలు పెద్దగా దృష్టిపెట్టడం లేదని సామాజికవేత్తలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.పట్టణాన్ని శుభ్రంగా ఉంచుతూ, ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా మారింది. చెత్తను సేకరించడం నుంచి డ్రైనేజీల క్లీనింగ్ వరకు ప్రతిరోజూ ప్రమాదకరమైన పనులను చేస్తున్న వీరికి కనీస భద్రత కరువైంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపాలిటీ ద్వారా మాస్కులు, గౌజులు, గమ్ భూట్లు, రేడియం



జాకెట్లు, సబ్బులు, శానిటైజర్లు ఇవి కార్మికులకు అందజేయ్యాల్సి ఉండగా వీరిని పట్టించుకునే అధికారులు కరువైయ్యారు. నిత్యం దుమ్ముతో కూడుకున్న చెత్త, మురికి కాలువలు శుభ్రం చేస్తున్నా కార్మికులకు విష వాయువులు, బ్యాక్టీరియా సోకకుండా, మాస్కులు, గ్లాజులు ఉపయోగపడుతాయి.
గమ్ బూట్లు గాజుముక్కలు, ముళ్లనుంచి రక్షణఇచ్చేందుకు ఉపయోగపడుతాయి.రేడియం జాకెట్లు తెల్లవారుజామున చీకటిలో రోడ్లపై ఊడ్చే సమయంలో వాహనదారులతో కనిపించేలా ఇవి రక్షణ నిస్తాయి. సబ్బులు, శానిటైజర్లు పని ముగిసిన తర్వాత శుభ్రత కోసం వీటినిఉపయోగిస్తారు. ఈలాంటి



రక్షణ కవచాలను కార్మికులకు అందించాల్సి ఉండగా, క్షేత్రస్థాయిలో అవి ఎక్కడా కూడ అమలు కావడం లేదు. ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులు వేదనతో మాట్లాడుతూ తమ ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం పడుతుందని, ఎలాంటి రక్షణ పరికరాలు లేకుండా మురుగు నీటిలో దిగడం వల్ల తరచుగా చర్మ వ్యాధులు, శ్వాసకోశ సమస్యలకు గురవు తున్నామని ప్రాణాలకు తెగించి పని చేస్తున్నాం, కానీ మా ఆరోగ్యం గురించి పట్టించుకునే వారు లేరు అని పలువురు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు స్పందించి ప్రతి పారిశుద్ధ కార్మికుడికి సేఫ్టీ కిట్ అందించాలని, అలాగే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని నిధుల కొరత సాకుతో కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడటం తగదని ఆయా గ్రామాల పారిశుద్ధ కార్మికులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# కుల బాంధవుల సంక్షేమే మన ధ్యేయం

- నాయి బ్రాహ్మణ సేవా సంఘం

**టీ మీడియా, ఫిబ్రవరి 24,వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణంలోని నాగవరం కాలనీలో నివసిస్తున్న ముకల్పోల్ నివాసితులు రాముల లక్ష్మీనారాయణ కుమార్తె రాజేశ్వరి (కావ్య)ని పెళ్లి కూతురును చేసే మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి నాయి



బ్రాహ్మణ సేవా సంఘం బాధ్యులు హాజరై, ఆ కుటుంబానికి తమ వంతు అండగా నిలిచారు.ఈ సందర్భంగా వనపర్తి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు అశ్విని చంద్రకుమార్ మాట్లాడుతూ మన సంఘం కుల బాంధవులందరినీ ఒకే కుటుంబంలా భావించి వారి కష్టసుఖాల్లో అండగా నిలుస్తోందని అన్నారు. ఈ వివాహ మహోత్సవానికి సంఘ సభ్యులు తిరుమల మహేష్ తన వంతుగా అత్యంత ప్రధానమైన పుస్తే-మెట్టెలను సమకూర్చడం అభినందనీయమని కొనియాడారు.అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ మధు గౌడ్ వధూవరులకు ?10,000/- మంగళ ప్రదమైన కానుకను అందజేశారు. అదేవిధంగా పట్టణ అధ్యక్షులు అశ్విని చంద్రకుమార్ పెళ్లికూతురుకు నూతన వస్త్రాలు బహుకరించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులు ఓ జిల్లా నాయకులు మధు గౌడ్ (వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్), అశ్విని రమేష్ గారు వనపర్తి జిల్లా అధ్యక్షులు,చింతకుంట నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి, శ్రీనివాసులు తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ కళాకారుల బ్యాండ్ సంఘం బాధ్యులుపట్టణ (టౌన్) నాయకులు , నాయి బ్రాహ్మణ యువత అశ్విని చంద్రకుమార్ వనపర్తి పట్టణ అధ్యక్షులు, చుక్కల భాస్కర్ పట్టణ ఉపాధ్యక్షులు,తిరుమలేష్ క్యాషియర్,విజయ్ వనపర్తి ప్రచార కార్యదర్శి,అశ్విని నందు, శేషు, దొడ్ల బాబు, అశ్విని ప్రకాష్, భరత్ ,స్వామి, రాఖీ
తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటి టాలెంట్ టెస్టులో జోనల్ ఫస్ట్ ర్యాంక్

**టీ మీడియా, ఫిబ్రవరి 24, వనపర్తి బ్యూరో :**
హైదరాబాదులోని అపెక్స్ ఇన్స్టిట్యూట్ నిర్వహించిన జాతీయస్థాయి ఐఐటి టాలెంట్ టెస్ట్ లో వనపర్తి విద్యార్థిని లగిశెట్టి అక్షర జోనల్ స్థాయిలో మొదటి ర్యాంకును సాధించింది. సోమవారం హైదరాబాదులో జరిగిన వేడుకలో లగిశెట్టి అక్షర అవార్డు స్వీకరించింది. ఈ ఘనతపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అక్షరను అభినందించారు.



## ఇండియన్ ఆర్మీకి దరఖాస్తు చేసుకోవాలి

**టీ మీడియా, ఫిబ్రవరి 24, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లాలో ఉన్న 10వ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులకు ఇండియన్ ఆర్మీకి దరఖాస్తు చేసుకోవాలని వనపర్తి డిఫెన్స్ అకాడమీ యాజమాన్యం కావలి శేఖర్, ఉడుత కేదార్నాథ్ తెలిపారు. విద్యార్థుల వయస్సు 01-07-2009 నుంచి 01-07-2005 ఉన్న విద్యార్థులు ఈ నెల ఫిబ్రవరి13 నుంచి ఏప్రిల్ 1 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. పురుషులకు అగ్ని వీర్ ఇండియన్ ఆర్మీ లో జనరల్ డ్యూటీ, ట్రేడ్స్ మాన్, స్టోర్ కీపర్, టెక్నికల్, క్లర్క్, నర్సింగ్ అసిస్టెంట్, విభాగాలలో దరఖాస్తులు చేసుకోవచ్చు మహిళలకు ఉమెన్ మిలిటరీ పోలీస్ విభాగాలు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. వనపర్తి డిఫెన్స్ అకాడమీ లో మార్చ్ 15 నుంచి ఉచితంగా రాత పరీక్ష, ఫిజికల్ ట్రైనింగ్ కు గల కోచింగ్ ఇవ్వబడుతుంది ఈ అవకాశాన్ని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మరిన్ని వివరాల కోసం 7337276737, 7386820819,9542217097 నెంబర్లకు సంప్రదించండి




## పసికందు ఆత్మకు శాంతి చేకూర్చాలి

**టీ మీడియా, ఫిబ్రవరి 24, వనపర్తి బ్యూరో:** పొగరెక్కిన క్రూరత్వంతో నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో కుమ్మెర మల్లన్న స్వామి జాతరలో దేవుని గుడిలోకి వెళ్లిన బీసీ రజక సోదరులపై తీవ్రంగా కొట్టడం,2 నెలల చిన్నారి పసికందును 8 మంది రెడ్ల కాళ్లతో తన్నడంతో మరణించారు.ఈ లోకం చూడని,అభం శుభం ఎరగని విషాదకరం, మనసును కలిచివేసే దుర్మార్గం సంఘటన. నేరస్తులైన దుండగులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ రజక సంఘం, వనపర్తి జిల్లా రజక యూత్ ప్రధాన కార్యదర్శి వజ్రాల రమేష్ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. రజక సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తేనేటి ఆంజనేయులు,చంద్రశేఖర్,రాజు, ఎస్ ఎన్ ఆర్ సురేష్, రమేష్,కార్తీక్, మధు పాల్గొన్నారు.



# ప్రశ్నించిన వారిపై పంచ్‌లతో పిడిగుద్దుల వర్షం

- గంటపాటు గంజాయి గ్యాంగ్ హంగామా

**టీ మీడియా, ఫిబ్రవరి 24, హైదరాబాద్ బ్యూరో:**
ప్రశ్నించాడనే కోపం.. పంచ్‌లతో ప్రాణం తీశారుహైదరాబాద్ సిటీలో గంజాయి గ్యాంగ్ అరాచకాలకు హద్దే లేకుండా పోతోంది. తాజాగా గంజాయి బ్యాచ్ చేసిన దాడిలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన మైలార్‌దేవ్‌పల్లిలో జరిగింది. గంజాయి రాస్కెల్స్.. స్థానికులపైకి ఇనుప రాడ్లు, కత్తులతో దాడికి పాల్పడ్డట్లు తెలుస్తోంది. తాజాగా గంజాయి బ్యాచ్ చేసిన అరాచకం మరొకటి వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్ మైలార్‌దేవ్‌పల్లి శాస్త్రిపురంలో గంజాయి బ్యాచ్ చేసిన దాడిలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు..శాస్త్రిపురంలో మహ్మద్ ఖదీర్, మహ్మద్ ఖలీల్, మహ్మద్ అల్తాఫ్ అనే ముగ్గురు తమ నివాసాల ముందు వారి ఇంటి ముందు కూర్చొని మాట్లాడుకుంటున్నారు. శాస్త్రి పురం కాలనీలోకి వచ్చిన ఓ ఆరుగురు వ్యక్తులు గంజాయి మత్తులో ఆకస్మాత్తుగా ముగ్గురిపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఖదీర్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అప్రమత్తమయ్యేలోగా గంజాయి గ్యాంగ్ ఎస్కేప్ అయ్యేందుకు ప్రయత్నించారు..మైలార్‌దేవ్‌పల్లి శాస్త్రిపురంలో ఈ ఘటన తీవ్ర సంచలనం రేపింది. అర్ధరాత్రి రాడ్‌లతో కర్రలతో రెచ్చి పోయిన గంజాయి గ్యాంగ్.. మత్తులో కాలనీ వాసులపై విరుచుకుపడి రాడ్లతో కర్రలతో దాడికి పాల్పడ్డారు. ఎందుకు దాడి చేస్తున్నారో అర్థ కాక అక్కడే ఉండి ప్రశ్నించిన వారిపైనా పంచ్‌లతో పిడిగుద్దుల వర్షం కురిపించారు. అడ్డువచ్చిన ప్రతి ఒక్కరిపైనా విరుచుకుపడి దాడి చేశారు. గంటపాటు హంగామా చేసింది గంజాయి గ్యాంగ్. ఒక్కసారిగా భయభ్రాంతులకు గురై చాలా



మంది ఇళ్లలోకి పరుగులు తీశారు. ఐతే ఈ గంజాయి గ్యాంగ్‌ను నిలదీసి అడ్డుకునే ప్రయత్నం చేశాడు హఫీజ్ ముజామిల్ అనే యువకుడు. దీంతో మమ్మల్నే నిలదీస్తావా అంటూ వారి చేతిలో ఉన్న రాడ్స్‌తో అతన్ని చితకబాదారు.ఐతే గంజాయి గ్యాంగ్ దాడిలో ఇంటి ముందే కుప్పకూలిన హఫీజ్ ముజామిల్‌ను స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు కుటుంబ సభ్యులు. ప్రశ్నించిన పాపానికి తమ కొడుకును గంజాయి గ్యాంగ్ పొట్టన పెట్టుకుందని విలపించారు తల్లిదండ్రులు.. చెట్టంత కొడుకు తమ కళ్ల ముందే విల విలలాడుతూ ప్రాణాలు విడవడంతో తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు. ఈ కేసులో ఇప్పటికే నలుగురిని అరెస్టు చేశారు పోలీసులు. తప్పించుకు తిరుగుతున్న వారి కొసం గాలిస్తున్నారు మైలార్ దేవ్ పల్లి పోలీసులు...మరోవైపు ఏపీలో గంజాయి దందా కొత్తపుంతలు తొక్కుతోంది. ఇప్పటి వరకు అక్రమ రవాణాకే పరిమితమైన నిందితులు.. ఇప్పుడు ఏకంగా గంజాయి సాగు చేస్తున్నారు. ఐతే గతంలో ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగు చేపట్టేవారు. కానీ ఇప్పుడు ఎన్టీఆర్ జిల్లాలోనే గంజాయి సాగు చేయడం కలకలం రేపుతోంది... చందర్లపాడు మండలం లక్ష్మీపురంలో ఈ గంజాయి సాగు వెలుగులోకి రావడం స్థానికంగా చర్చనీయాంశమైంది. వ్యవసాయ పంటలతో నిండే పొలాల్లోనే అక్రమంగా గంజాయి సాగు జరగడం గ్రామస్థులను ఉలిక్కిపడేలా చేసింది. చందర్లపాడు మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో మిర్చి తోట మధ్యలో గంజాయి మొక్కలను సాగు చేస్తున్నట్లు సమాచారం అందడంతో నందిగామ పోలీసులు రంగంలోకి దిగారు. వెంటనే పొలం వద్దకు చేరుకున్న అధికారులు, రెవెన్యూ శాఖ సిబ్బందితో కలిసి ఆ గంజాయి మొక్కలను పూర్తిగా ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా అమ్మకానికి సిద్ధంగా ఉంచిన సుమారు 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు...గంజాయి సాగులో భాగస్వాములైన లక్ష్మీపురం గ్రామానికి చెందిన తల్లీ కూతుళ్ళు అంగిరేకుల జ్యోతి, గుదారి తిరుపతమ్మను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మిర్చి పంటతో పాటు గంజాయిని ఇద్దరు సాగు చేస్తున్నారు. స్థానికంగా మోటార్లు పోతున్నాయని పోలీసులకి ఫిర్యాదు అందటంతో పోలీసులు విచారణ చేపట్టారు. ఇదే సమయంలో బస్టాండ్‌లో గంజాయి సిగరెట్లు తాగుతున్న ఇద్దరిని పట్టుకోగా పోలీసులకి తల్లీ కూతుళ్లు అమ్ముతున్నట్టు చెప్పారు. దీంతో పోలీసులు ఆ ఇద్దరి సాయంతో తల్లీ కూతుళ్లను విచారించగా గంజాయి సాగు చేస్తున్నట్టు గుర్తించి పొలానికి వెళ్లి గంజాయి సాగు గుర్తించారు.
ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయి విత్తనాలను తెప్పించి మిర్చితో కలిపి సాగు చేస్తున్నట్టు పోలీసు విచారణలో తేలింది. మూడు నెలలుగా మిర్చితో పాటు గంజాయి సాగు చేసినట్లు పోలీసులు విచారణ గుర్తించారు. వీరికి గంజాయి విత్తనాలు తీసుకొచ్చిన వారి గురించి కూడా విచారణ చేపట్టారు. సాగు చేసి.. ఎండ పెట్టిన 10 కిలోల గంజాయిని సీజ్ చేశారు. గంజాయి సాగు చేస్తున్న తల్లి కూతురితోపాటు వాటిని వినియోగిస్తున్న ఒక మైనర్ ఒక వ్యక్తిని మరో నలుగురిని అరెస్ట్ చేశారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- శ్రీ గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్

**టీ మీడియా, ఫిబ్రవరి 24, వనపర్తి బ్యూరో :**
కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో ఇంటర్ బోర్డు ప్రకటించిన షెడ్యూలు ప్రకారం రేపటి నుంచి మార్చి 18 వరకు జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్నిరకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు శ్రీ గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డు నియమ నిబంధనల ప్రకారం పరీక్ష కేంద్రానికి ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన అనుమతిస్తామని విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి హాజరుకావాలని సూచించారు. పరీక్షలు ప్రశాంతంగా జరగటానికి కళాశాల చుట్టుపక్కల 144 సెక్షన్ అమలులో ఉన్నట్లు ఆయన తెలిపారు.పరీక్ష కేంద్రంలో అన్ని వసతులు ఏర్పాటు చేయటానికి సహకరించిన వైద్య, రెవిన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## మున్సిపాలిటీకి నిధులు కేటాయించాలి

**టీ మీడియా ,ఫిబ్రవరి 24 ,ఆత్మకూరు:**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపల్ నూతన చైర్ పర్సన్ నాగమణి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ను మర్యాద పూర్వకంగా కలసారు . అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించరు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఆత్మకూరు ను అన్ని విదలుగా అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి నాగమణి తో పాటు వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాస్, కోట్ల తిరుపతి, లలిత, శంకరమ్మ, దండు శ్రీనివాస్, భరత్, సద్దల తులసి, జిందే జ్యోతి, జుబేదా బేగం తో పాటు ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ చికెనె శశిధర్ తదితరులు పాల్గొన్నారు.



## దీవుల్లో హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్..

- తప్పిన పెను ప్రమాదం

**టీ మీడియా, ఫిబ్రవరి 24, ఢిల్లీ బ్యూరో :**
పవన్ హన్స్ హెలికాప్టర్‌కు భారీ ప్రమాదం తప్పింది. విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో అండమాన్ నికోబార్ దీవుల్లో అత్యవసర ల్యాండింగ్ అయింది. దీంతో హెలికాప్టర్‌లోని ఏడుగురు క్షేమంగా బయటపడ్డారు. ఈ ఘటన మంగళవారం ఉదయం 9.30 గంటల సమయంలో జరిగింది.పోర్ట్ బ్లెయిర్ (శ్రీ విజయ పురం) నుంచి ఉదయం 8.30-8.45 గంటల మధ్యలో హెలిక్టాపర్ బయలుదేరింది. ఈ హెలికాప్టర్ రోజూ పోర్ట్ బ్లెయిర్-రన్‌ఘాట్-మాయాబందర్ మధ్య ప్రయాణిస్తుంది. అయితే, ఉదయం హెలికాప్టర్ బయల్దేరిన తర్వాత సాంకేతిక సమస్యను పైలట్లు గుర్తించారు. దీంతో అత్యవసర ల్యాండింగ్ చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలో ఉదయం 9.30 గంటల సమయంలో అండమాన్ నికోబార్ దీవుల్లోని సముద్రంలో మాయాబందర్‌కు దగ్గర్లో హెలికాప్టర్‌ను ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. ఈ ప్రదేశం హైవేకు 300 మీటర్ల దూరంలో ఉంది. హెలికాప్టర్ సముద్రంలో ల్యాండ్ అవ్వగానే అక్కడి సహాయక సిబ్బంది వారిని రక్షించారు. ఈ ఘటనలో హెలికాప్టర్‌లోని ఐదుగురు ప్రయాణికులు, ఇద్దరు సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేవని సంబంధిత అధికారులు తెలిపారు.ఏడుగురిని ముందు జాగ్రత్తగా స్థానిక ఆస్పత్రికి తరలించి పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటనపై అధికారులు విచారణ ప్రారంభించారు. ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు గల కారణాల్ని తెలుసుకుంటున్నారు. ఈ ఘటనకు ఒక రోజు ముందే ఝార్ఖండ్ ఎయిర్ అంబులెన్స్ కూలిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సివిల్ ఏవియేషన్ సేఫ్టీపై అనుమానాలు తలెత్తుతున్నాయి.



# ఇంద్రకీలాద్రిపై కుంభాభిషేక మహోత్సవం

- మార్చి 6 నుంచి మూడు రోజులపాటు వేడుకలు

**టీ మీడియా, ఫిబ్రవరి 24,విజయవాడ:**
దేశంలోని ప్రధాన శక్తి ఆలయాల్లో ఒకటైన విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో మార్చి 6 నుంచి మూడు రోజులపాటు కుంభాభిషేక మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్? జి.లక్ష్మీశ, విజయవాడ పోలీసు కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు, దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ గాంధీ, ఈవో శీనానాయక్ సంబంధిత అధికారులు, పండితులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

**కుంభాభిషేక మహోత్సవంపై భారీ అంచనాలు**
ఇంద్రకీలాద్రిపై ఈ కుంభాభిషేక మహోత్సవాలు మూడు రోజులపాటు జరగనున్నాయి. ఈ వేడుకలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు పాల్గొంటారని, భారీగా ప్రజలు తరలివస్తారనే అంచనాలు ఉండడంతో అధికారులు, పండితులు తీసుకోవాల్సిన చర్యలపై చర్చలు చేశారు. ఆగమశాస్త్రం ప్రకారం ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి ద్వాదశ వర్ష నియమం ప్రకారం ఆలయంలోని దైవిక శక్తిని పునరుద్ధరించడానికి కుంభాభిషేకం నిర్వహించడం శాస్త్రోక్తమని పండితులు పేర్కొన్నారు.కైంకర్యాలు ఎలా జరగనున్నాయంటే : దేవాలయ కలశం ముఖభాగంలో కుంభానికి దేశంలోని పుణ్య నదులు, తీర్థాలు, సప్త సముద్రాల జలాలను ఉంచుతారు. యాగశాలలో వాటిని మంత్రాలతో పూజించి, అభిషేకం చేస్తారు. ఆ తర్వాత కంచికామకోఠి పీఠాధిపతి స్వామి విజయేంద్ర సరస్వతి చేతుల మీదుగా మార్చి 6 నుంచి కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు ప్రారంభం అవుతాయి.

**కుంభాభిషేక మహోత్సవాల షెడ్యూల్**
మార్చి 6న యాగశాల ప్రవేశం, గణపతి పూజ, దీక్షాధారణ,



అఖండదీపారాదన, అంకుకార్పణ, అగ్రిప్రతిష్ఠాపన వంటివి ఉంటాయి.మార్చి7న వివిధ పవిత్ర నదీ, సముద్ర జలాలతో అష్టోత్తర కలశస్థాపన పూజ వంటివి నిర్వహిస్తారు.మార్చి 8 విశ్వావసు నామ సంవత్సర ఫాల్గుణ బహుళ పంచమి రోజున ఉదయం 9.34 గంటలకు కనకదుర్గమ్మ అమ్మవారి ప్రధాన ఆలయ ప్రాంగణంలో కుంభాభిషేకం జరుగుతుందని అధికారులు వెల్లడించారు.
మార్చి 6, 7, 8 తేదీల్లో అమ్మవారికి ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి జరిగే పూర్ణ కుంభాభిషేక మహోత్సవాలు జరుగుతాయి. ఇందులో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, లోకేశ్, మంత్రులు పాల్గొంటారు. లక్షలాది భక్తులు వస్తారు. కంచికామకోఠి పీఠాధిపతి స్వామి విజయేంద్ర సరస్వతి చేతుల మీదుగా 6వ తేదీన ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. అందరూ పూర్తి భక్తి శ్రద్ధలతో విజయవంతం చేయగలరు. ఇందుకు కావలసిన ఏర్పాట్లు అన్ని చేయనున్నాం. క్రతువు ద్వారా ఆలయ విమాన గోపురాలను సంప్రోక్షణ చేయడం. దీనివల్ల ఆలయ తేజస్సు మరింత పెరుగుతుంది. ఆలయంలోని పండితులు ఈ క్రతువును నిర్వర్తిస్తారు. దీనివల్ల ఆలయం మళ్లీ పునర్జీవనం అయ్యి, శక్తిమంతగా తయారవుతుంది. – కేశినేని శివనాథ్, ఎంపీ


**అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తాం**
కుంభాభిషేకానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. ఎంత భక్తి భావంతో భక్తులు వస్తారో, అంతే పవిత్రంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. పిల్లలు, వృద్ధులకు కావలసిన సదుపాయాలను కల్పిస్తామని అన్నారు. దసరా పండుగ సమయంలో రోజుకు లక్ష మంది వచ్చినప్పుడు ఎలాగైతే అన్ని సదుపాయాలు కల్పించామో, ఇప్పుడు కూడా రోజుకు మూడు లక్షల మంది వచ్చినా ఎలాంటి ఇబ్బందులు రాకుండా జిల్లా యంత్రాంగం చూసుకుంటుందని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఈసారి కూడా కుంభాభిషేకాన్ని విజయవంతంగా జరిగేలా చేస్తామని అన్నారు.

**భక్తుల సంఖ్యపై అంచానా వేయాలి**
ఆలయాన్ని సందర్శించే భక్తుల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతుందని పోలీసు కమిషనర్? ఎస్?వీ రాజశేఖర బాబు అన్నారు. గత సంవత్సరం మూల నక్షత్రం రోజున లక్షా ముప్పై వేల మంది అమ్మవారిని దర్శించుకుంటే, ఈ ఏడాది రెండు లక్షల మంది వచ్చారని చెప్పారు. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం ఉండడం, ఆలయాన్ని దర్శించుకుంటే మంచి జరుగుతుందనే ఆలోచనతో భక్తులు అధికంగా వస్తున్నారనన్నారు. అందువలన కుంభాభిషేకానికి కూడా ఎలా వస్తారో అంచనా వేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## దేశం మెచ్చే స్థాయిలో తెలంగాణ

- ఎమ్మెల్యే విజయ రమణారావు

**టి మీడియా, ఫిబ్రవరి 24,సుల్తానాబాద్:**



అభివృద్ధిలో దేశం మెచ్చే స్థాయిలో తెలంగాణ రాష్ట్రం ఉందని, అభివృద్ధి, సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు, మంగళవారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో సుల్తానాబాద్ మున్సిపల్ తో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన 99 మంది లబ్ధిదారులకు 99,11, 484 (తొంబై తొమ్మిది లక్షల పదకొండు వేల నాలుగువందల ఎనభై నాలుగు రూపాయలు) విలువ గల కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు పోతుందని గత పాలకులు తొమ్మిది సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి శ్రీధర్ బాబు సారధ్యంలో 333 రేషన్ కార్డులను అందించామని 824 కుటుంబాలకు లబ్ధి చేకూరిందని నూతనంగా నమోదైన వారు 34 52 కుటుంబాలు కాగా 47 64 నమోదయాయని తెలిపారు. మండలంలో కొత్తగా రేషన్ కార్డులు 22 152 అందించామన్నారు.పూర్తిగా కుటుంబ సభ్యుల సంఖ్య 63 836 ఉన్నారని తెలిపారు. మండలంలో ప్రతినెల 357 856 క్వింటాల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో హామీ ఇచ్చిన ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేస్తామని, అర్హులైన వారందరికీ పింఛన్లు అందిస్తూ ప్రతి పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాలు అధికారంలో ఉండి సుల్తానాబాద్ మండలాన్ని భ్రష్టు పట్టించిందని ఇక్కడ ఉన్న ప్రతి కార్యాలయాన్ని తరలించి ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చిన చరిత్ర గత పాలకులదని అన్నారు.అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్విరామంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని దానికి నిదర్శనమే గ్రామాలలో జరిగిన ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి 70 శాతం సర్పంచ్ అభ్యర్థులు ఘనవిజయం అందించారని అన్నారు. హైదరాబాదు లో జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ 26 వేల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించింది అన్నారు. పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ లో 80 శాతం కాంగ్రెస్ అభ్యర్థులే విజయకేతనం ఎగురవేశారన్నారు. సంక్షేమ పథకాలలో ముందున్నామని మహిళలకు ఫ్రీ బస్సు, రైతులకు సన్న వడ్లకు బోనసు, రైతు బీమా, రైతు భరోసా అందిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ కాంగ్రెస్ పాలనలో సుభిక్షంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత,మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, , తాసిల్దార్ బషీరుద్దీన్,కాంగ్రెస్ నాయకులు వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు,మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

**టి మీడియా, ఫిబ్రవరి 24,పెద్దపల్లి:**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం వ్యవసాయ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం కార్యాలయంలోకి వచ్చిన అధికారులు సోదాలు చేస్తున్నారు. దీంతో యూరియా కోసం కార్యాలయానికి వచ్చిన రైతులు కార్యాలయం ముందు పడిగాపులు కాస్తున్నారు. అవినీతి నిరోధక శాఖ అధికారులు ఒక్కసారిగా జిల్లా కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో తనిఖీలు నిర్వహిస్తుండడంతో సోదాలో ఏమైనా అవినీతి బయటపడుతుందోనని రైతులు ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## మున్సిపల్ కౌన్సిలర్‌కు ఘన సన్మానం

**టీ మీడియా, ఫిబ్రవరి 24, వనపర్తి బ్యూరో :**



వనపర్తి మున్సిపల్ 26వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన విజయ్ కుమార్ ని మంగళవారం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వారణాసి కల్పన ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సేవ చేసి మంచి పేరు తెచ్చుకోవాలని అభివృద్ధిలో మిగతా కౌన్సిలర్లతో పోటీపడుతూ వార్డు అభివృద్ధి చేయాలని ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ప్రజల కొరకు ఉపయోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధా, కార్యదర్శి సరోజ ,మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శులు సూగూరు లక్ష్మి కవిత పాల్గొన్నారు.

## న్యాయవాదుల రిలే నిరాహార దీక్ష

**ఈ మీడియా ,ఫిబ్రవరి 24, ఆత్మకూరు :**




వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో న్యాయవాదుల రక్షణ చట్టం కోసం రిలే నిరాహార దీక్ష నిర్వహిస్తున్న న్యాయవాదులకు సంఘీభావం తెలిపిన బిజెపి నాయకులు. ఆత్మకూరు మున్సబ్ కోర్టు ప్రాంగణంలో దీక్ష నిర్వహిస్తున్న న్యాయవాదులకు బిజెపి నాయకులు మాజీ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్ , జిందె శ్రీనివాసులు , పూలమాల లు వేసి వారికి మద్దతును తెలిపారు. మాజీ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్ మాట్లాడుతూ న్యాయాన్ని పరిరక్షించే న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టే విధంగా కఠినమైన చట్టాన్ని ప్రభుత్వం రూపొందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ బిజెపి మండల అధ్యక్షులు అశోక్ భూపాల్ మండల సురేష్, జిల్లా నాయకులు కే ఆనంద్ మాజీ మండలాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి జనరల్ సెక్రెటరీ రమేష్,సమ్మద్ కార్యదర్శి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణలో పాల్గొన్న పంచాయితీ అధికారి

**టీ మీడియా, ఫిబ్రవరి 24, ఆత్మకూర్ :**



వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో వారం రోజులపాటు, ఎంపీడీవో ఎంపీవో,పంచాయతీ కార్యదర్శుల విధులు మండలంలో నిర్వహించే రికార్డులు, ప్రజల సంక్షేమ కార్యక్రమాలు గ్రామపంచాయతీ నిర్వహణ గురించి ఎంపీడీవో శ్రీపాద ఎంపీవో శ్రీరామ్ రెడ్డి గ్రామాల పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీలలో జరిగే ఉపాధి హామీ పనులు మంచినీటి సరఫరా పారిశుద్ధ్యము,వీధిలైట్లు రోడ్ల నిర్వహణ,డ్రైనేజీల వ్యవస్థ, గ్రామాలలో వృద్ధాప్య పెన్షన్లు వితంతు పెన్షన్లు వికలాంగుల పెన్షన్లు ఇందిరమ్మ ఇండ్లు గ్రామీణ అభివృద్ధి పనుల గురించి శిక్షణ లో తెలుసుకోవడం జరిగిందని కొత్తగా ఎంపికైన పంచాయతీ అధికారి తరుణ్ చక్రవర్తి తెలిపారు.

## అండర్ 16 ఎంపిక విద్యార్థి



**టీ మీడియా ఫిబ్రవరి 24, ఆత్మకూరు :**
వనపర్తి జిల్లా ఆత్మకూర్ పట్టణ విద్యార్థిని జాతీయ స్థాయి వాలీబాల్ అండర్ 16 సబ్ జూనియర్ కు ఎంపికైన హిమబిందు. ఈ విద్యార్థిని ఈనెల 26 నుంచి వచ్చేనెల 2 వరకు జరిగే పశ్చిమబెంగాల్ జరిగే జాతీయ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్లో పాల్గొంటుంది. జాతి స్థాయికి ఎంపికైనందుకు మినీ స్టేడియం పీటీలు సీనియర్ క్రీడాకారులు, గ్రామ పెద్దలు తదితరులు అభినందించారు.

## చిన్నారి హత్యకు నిరసన కొవ్వొత్తుల ర్యాలీ

**టీ మీడియా, ఫిబ్రవరి 24, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణ రజక జనసేవ సంఘం ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర జాతరలో జరిగిన రెండేళ్ల పసికందా దారుణ హత్యపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ మంగళవారం కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. హత్యకు బాధ్యులైన అగ్రవర్ణ వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వనపర్తి పట్టణంలోని శివాజీ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీగా కొవ్వత్తులతో ర్యాలీగా ప్రదర్శన నిర్వహించారు. చిన్నారి చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళు లర్పించారు. ఈ ఘటన సమాజాన్ని కలచివేసిందని, అమాయక చిన్నారిపై జరిగిన ఈ అమానుష చర్యను ఖండిస్తున్నామని నాయకులు తెలిపారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో రజక సంఘ జిల్లా అధ్యక్షులు బండలయ్య పట్టణ అధ్యక్షులు శేఖర్, దాసరాజుల ప్రవీణ్, ఆంజనేయులు, సత్యనారాయణ, గజరాజుల తిరుమలేష్, సభ్యులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచడం మున్సిపల్ విఫలం

- పేరుకుపోయిన ప్లాస్టిక్,మురుగు మట్టి

**టీ మీడియా, ఫిబ్రవరి 24, వనపర్తి బ్యూరో :**
కేంద్రంలోని వనపర్తి జిల్లా, పట్టణ కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. కాలువలో పేరుకుపోయిన ప్లాస్టిక్, మురుగు మట్టి పేరుకుపోవడంతో సోమవారం అర్ధరాత్రి కురిసిన కొద్దిపాటి వర్షానికి రోడ్డుపైకి వచ్చిన ప్లాస్టిక్ వ్యర్థాలు,ప్లాస్టిక్ పై వ్యాపారులకు అవగాహన కల్పించని మున్సిపల్ అధికారులు.రాత్రి కూర్చునా కొద్దిపాటి వర్షానికి డ్రైనేజీ లో నిండిపోవడంతో వ్యర్థాలు రోడ్డుపై చేరాయి. పలు కాలనీలో డ్రైనేజీ లలో అధిక శాతం చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన, దోమల బెడద వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని తెలుస్తుంది. హటరీటల్స్, షాపింగ్ మాల్స్ కొంత సిబ్బంది భాధ్యత రహితంగా చెత్తను డ్రైనేజ్ వెయ్యడం ద్వారా నాళాలు పేరుకు పోతున్నాయి.కావున అధికారులు పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని కోరుతూ పలు కాలనీలలో సి. సి రోడ్లపై ఇష్టారీతిన త్రవ్వకాలు చేసి వాటిని పునరుద్ధరణ చెయ్యడం లేదని సి. సి రోడ్లు ధ్వంసం చేస్తున్న వారికి అధికారులు ఎలా అనుమతులు ఇస్తున్నారు. అనుమతి లేకుండా సీసీ రోడ్లను ధ్వంసం చేసిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోవట్లేదు ఇప్పటికే కొన్ని కాలనీలు గుంతల మాయంగా మారాయనీ తెలిపారు.

**పేరుకే ప్లాస్టిక్ నిషేధం**
వనపర్తి జిల్లాలో ఉదయం నుంచి రాత్రి వరకు కూరగాయలు, పాల ప్యాకెట్లు, పండ్లు, టిఫిన్లు, మాంసం, నిత్యావసర సరుకులు, దుస్తులు ఇలా ఏ వస్తువు ఇంట్లోకి వచ్చినా వాటితో పాటు ప్లాస్టిక్ వస్తువులు కూడా యథేచ్ఛగా వస్తున్నాయి. పాలిథిన్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ భాగస్వాములు అవ్వాలి అనే నినాదం ప్రాధాన్యత కనిపించడం లేదు. విక్రయించే వారిపై ఉక్కు పాదం మోపుతాం, ప్రజలు ప్రత్యామ్నాయ వస్త్ర, జూట్ బ్యాగులను వినియోగించాలి అంటూ అధికార యంత్రాంగం, నేతలు చెప్పడమే కానీ ఆచరణలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా





ఉంది. క్షేత్రస్థాయిలో వాటిని కట్టడి చేయడంలో అవగాహన కల్పించడంపై సరైన దృష్టి సారించక, తనిఖీలు లేక ఇష్టారీతిగా అమ్మకాలు, వినియోగం గతంలో లాగే జోరుగా సాగుతున్నాయి.

**మురుగునీటి సరఫరాకు అడ్డుపడుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు**
బహిరంగ ప్రదేశాలు ప్లాస్టిక్ కవర్లతో నిండిపోయి కనిపిస్తున్నాయి. వినియోగదారులు పాలిథిన్ కవర్లను ఇష్టారీతిన వాడేసి ఎక్కడపడితే అక్కడ పడేస్తున్నారు. వర్షాకాలం వరద నీటికి ప్లాస్టిక్ కవర్లు కొట్టుకువచ్చి మురుగు కాలువలు, కెనాళ్లలో చేరి నీటి ప్రవాహానికి అడ్డుగా మారుతున్నాయి. మురుగునీరు సరఫరా కాకపోవడంతో వరద నీరు రోడ్లపై చేరి లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి చేరుతోంది. వీటిని తొలగించడం పారిశుద్ధ్య కార్మికులకు ఇబ్బందిగా మారుతుంది, వినియోగదారుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాడకం వర్షాకాలంలో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు.

**హడావిడి ఎక్కువ ఫలితం తక్కువ**
దేశంలోని ప్రతి మనిషి సగటున ఏడాదికి 11 కిలోలకు పైగా ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వినియోగిస్తున్నట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి తేల్చి చెప్పింది. దీంతో 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్ నిషేధంపై యంత్రాంగం కొద్ది రోజులు హడావిడి చేసి చిరు వ్యాపారులపై జరిమానాలు విధించి అనంతరం మరిచిపోయారు. దీంతో నాలుగు రోజులు హడావిడి అని అటు వ్యాపారులు, ఇటు ప్రజలు సీరియస్ గా తీసుకోవడం లేదు.


**ప్లాస్టిక్ వేరు చేసే ప్రక్రియ ఏది**
వనపర్తి జిల్లా పరిధిలో రోజు సుమారు వందల మెట్రిక్ టన్నుల వరకు చెత్త వెలువడుతుంది. ఇందులో కొద్ది మొత్తంలో మెట్రిక్ టన్నుల వరకు ప్లాస్టిక్ ఉంటుందని అంచన మున్సిపాలిటీ పరిధిలో 33 వార్డులు ఉన్నాయి. ఇందులో సామాన్లు వేరుచేసి వాటిని పారిశుధ్య కార్మికులు విక్రయించి కొంతవరకు డబ్బు పొందుతున్నారు. కానీ పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ వేరుచేసే ప్రక్రియ ఎక్కడ జరగడం లేదు.

**ప్రజలు ఏం చేయాలి**
స్వచ్ఛందంగా వినియోగాన్ని ఆపాలి. ప్లాస్టిక్ బదులు ఇతర వస్త్రం, నూలు బట్ట సంచులు వాడాలి. మాంసం విక్రయాలకు టిఫిన్. బాక్సులు వినియోగించాలి.

**ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలి**
ప్లాస్టిక్ కవర్లకు బదులు త్వరితగతిన మట్టిలో కలిసిపోయే సంచులు వాడకంలోకి తెచ్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు మున్సిపల్ అధికారులు చేయాలి. వందరోజుల కార్యక్రమంలో భాగంగా కాటన్ సంచులు, జూటు సంచుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలి. అలాగే ప్రతి 15 రోజులకు ఒకసారి వాణిజ్య, వ్యాపార దుకాణాల యజమానులకు 120 మైక్రాన్ల కంటే తక్కువున్న ప్లాస్టిక్ కవర్లు వాడొద్దని చెప్పాలి.

# షేర్ల పతనంతో" రియల్ ఎస్టేట్"ప్రకంపనలు

- ఐటీ రంగంలో పెను మార్పులు



**టి మీడియా, ఫిబ్రవరి 24,హైదరాబాద్ బ్యూరో :**
ఎస్టేట్ రంగంలో గత కొన్నాళ్లుగా కొనసాగుతున్న గోల్డెన్ పీరియడ్ ముగిసిందా? ఏఐ దూకుడుతో ఐటీ రంగంలో వస్తున్న పెను మార్పులు రియల్ ఎస్టేట్ పునాదులను కదిలిస్తున్నాయా? తాజా స్టాక్ మార్కెట్ పరిణామాలు చూస్తుంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. దేశీయ టాప్ టెక్ కంపెనీల్లో స్టార్ట్ అయిన అమ్మకాల ఒత్తిడి రియల్టీ రంగాన్ని కూడా వణికిస్తోంది. దీంతో మంగళవారం మధ్యాహ్న సమయానికి నిఫ్టీ రియల్టీ ఇండెక్స్ 1.42 శాతం పడిపోవటంతో ఇన్వెస్టర్లలో ఆందోళన స్టార్ట్ అయ్యింది.ఐటీ సెగ.. రియాల్టీకి సెగ:ఐటీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తెస్తున్న విప్లవాత్మక మార్పులు ఐటీ కంపెనీల భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకునేలా చేస్తున్నాయి. ప్రధానంగా అమెరికాకు చెందిన ఆంత్రోపిక్ లాంటి ఏఐ సంస్థలు పాత సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్‌ను ఆధునీకరించడం ఇప్పుడు చాలా చౌకగా.. ఈజీగా మారిందని ప్రకటించడంతో సాంప్రదాయ ఐటీ సేవల కంపెనీల ఆదాయ మార్గాలకు గండి పడే అవకాశం కనిపిస్తోంది. ఐటీ రంగం కుదేలవడంతో.. ఆ ప్రభావం నేరుగా రియల్ ఎస్టేట్ డిమాండ్‌పై పడుతుందన్నది ఓపెన్ సీక్రెట్. ఎందుకంటే ఐటీ ఉద్యోగులే రియల్ ఎస్టేట్ రంగానికి ప్రధాన కొనుగోలుదారులుగా ఇండియాలో ఉన్నారు కాబట్టి.కుప్పకూలిన దిగ్గజ షేర్లు:మంగళవారం ఇంట్రాడే ట్రేడింగ్ సమయంలో నిఫ్టీ రియల్టీలోని మొత్తం 10 కంపెనీల షేర్లు నష్టాల్లోనే ట్రేడయ్యాయి. సిగ్నేచర్ గ్లోబల్ అత్యధికంగా 2.9 శాతం పడిపోగా, ప్రెస్టీజ్ ఎస్టేట్ 2.7 శాతం, గోద్రెజ్ ప్రాపర్టీస్ 1.9 శాతం మేర నష్టపోయాయి. ఇక ఆనంద్ రాజ్, బ్రిడ్జ్ ఎంటర్ ప్రైజెస్, సోభా, ఫోనిక్స్ మిల్స్, ఒబిరాయ్ రియల్టీ కూడా నష్టాల్లోనే కొనసాగుతున్నాయి. ఇండెక్స్ హెవీవెయిట్ ఙాఖీ కూడా 1.1 శాతం పతనమైంది. ఈ ఏడాది ఇప్పటివరకు నిఫ్టీ రియల్టీ ఇండెక్స్ దాదాపు 8.4 శాతం నష్టాన్ని నమోదు చేసింది.హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌పై ప్రభావం ఎంత?దేశంలో బెంగళూరు తర్వాత ఐటీ రంగంపై అత్యధికంగా ఆధారపడిన నగరం హైదరాబాద్. సిటీలోని గచ్చిబౌలి, హైటెక్ సిటీ, మాదాపూర్, కొండాపూర్ వంటి ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వృద్ధి కేవలం ఐటీ కంపెనీల విస్తరణ వల్లే ప్రధానంగా సాధ్యమైంది. ఐటీ కంపెనీలు ఖర్చు తగ్గించుకోవడంలో భాగంగా ఆఫీస్ స్పేస్‌లను తగ్గించుకుంటే.. హైదరాబాద్‌లోని భారీ కమర్షియల్ ప్రాజెక్టుల అద్దెలు, డిమాండ్ తగ్గే ప్రమాదం ఉంది.ఇక రెసిడెన్షియల్ ప్రాపర్టీల విషయానికి వస్తే.. ఐటీ రంగంలో అనిశ్చితి ముదిరితే ఉద్యోగులు కొత్త ఇళ్లు కొనడానికి అలాగే ఇప్పటికే కొన్న ప్రాపర్టీలకుఈఎంఐ లు కట్టడం కష్టంగా మారుతుంది. దీనివల్ల నగర శివార్లలో వెలుస్తున్న విల్లాలు, లగ్జరీ అపార్ట్‌మెంట్‌ల అమ్మకాలు మందగించే అవకాశం ఉందని రియల్టీ నిపుణులు ఆందోళన చెందుతున్నారు. ఐటీ క్రాష్ నిజంగా సంభవిస్తే.. గత ఐదేళ్లుగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌లో ఉన్న ఊపు కొంత కాలంలోనే ఆవిరైపోవచ్చు. ఎకరం రూ.100 కోట్లు పలికిన ప్రదేశాలకు కూడా డిమాండ్ కనుమరుగయ్యే ప్రమాదం ఉందని నిపుణుల అభిప్రాయం. రియల్ ఎస్టేట్ రంగంలో బెస్ట్ ఫేజ్ ఇప్పటికే ముగిసిపోయింది, ఇకపై ఆశించిన స్థాయిలో గ్రోత్ ఉండకపోవచ్చన్నది ఒప్పుకోవాల్సిన నిజం. ఉపాధి అవకాశాలనే ఏఐ కనుమరుగు చేస్తుంటే ప్రజలు ఇళ్లపై ఎలా ఇన్వెస్ట్ చేయగలరనే ప్రశ్న ఇప్పుడు వెంటాడుతోంది అందరినీ.మొత్తానికి ఐటీ రంగంలోని ఏఐ ప్రకంపనలు దేశవ్యాప్తంగానే కాకుండా.. ముఖ్యంగా హైదరాబాద్ వంటి టెక్ హబ్‌లలో రియల్ ఎస్టేట్ బేస్‌ను కుదిపేస్తోంది. ఇన్వెస్టర్లు ఇప్పుడు ప్రాపర్టీల కంటే సురక్షితమైన పెట్టుబడుల వైపు మొగ్గు చూపుతున్నారు. దీర్ఘకాలిక పెట్టుబడిగా ఉండే రియల్టీలో డబ్బును లాక్ చేసుకోవటం కంటే లిక్విడ్ అసెట్స్ వైపు మట్నుగ్గుచూపుతున్నారని సమాచారం. ఇప్పటికే ఈఎంఐలు చెల్లిస్తున్న వారిలో కూడా జాబ్ ఇన్ సెక్యూరిటీ భయాలు పెరుగుతున్నాయట.

# పుట్టుకలో నైతికత ఉంటే స్థలం ప్రభుత్వానిదే అని బోర్డు పెట్టాలి

**టీ మీడియా, ఫిబ్రవరి 24, వనపర్తి బ్యూరో :**వనపర్తి జిల్లా పెబ్బేర్ సంత స్థలం పేరిట భారీ అవినీతి, దోపిడికి కుట్ర.పుట్టుకలో నైతికత ఉంటే ఇచ్చిన మాట ప్రకారం సంత స్థలం ప్రభుత్వానిదే అని బోర్డు పెట్టాలి స్వాధీనం చేసుకోవాలి.భూసేకరణ పేరిట నాటకాలెందుకు ప్రజలను వంచించడానికా.రాజకీయ లబ్ధికోసం విషప్రచారం చేసిన వెధవ,రండ నాయకులు మాకు,ప్రజలకు క్షేమాపణలు చెప్పాలని సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి అన్నారు.గత మూడు దశాబ్దాలుగా న్యాయస్థానంలో పెబ్బేర్ సంత స్థలవివాదం సర్వే నంబర్ 392 భూ యజమానులకు,



దేవాదాయ శాఖ కు మధ్య కొనసాగుతున్నదని పలుమార్లు భూ యజమానులకు వరుసగా 2003,2007, 2022అనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగిందని మంగళవారం పత్రికా సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.ఇట్టి విషయములో న్యాయస్థానాన్ని అతిక్రమించి రాజకీయ లబ్దికోసం ఎన్నికల సమయములో 30ఎకరాల 19గుంటలు మొత్తం ప్రభుత్వానిదేనని ఇందులో నేను కబ్జా చేయడానికి కుట్ర చేస్తున్నాను అని నీచమైన,నిరదారణమైన ఆరోపణలు చేసి ఒక్కటంటే ఒక్క నెలలో సంత స్థలం మొత్తం ప్రభుత్వపరం చేసుకుంటామని బీరాలు పలికిన నాయకులు మూడేండ్లు గడుస్తున్నా నేటికి మాట నిలబెట్టుకోకుండా పోవడమే కాకుండా నేడు భూసేకరణ పేరిట భారీ దోపిడికి కుట్ర చేయడం సిగ్గుచేటైన విషయం అని నిరంజన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.పెబ్బేరు ప్రజల,వ్యాపారస్తుల క్షేమం కోసం భూ యజమానులతో ప్రభుత్వపరంగా సంత కోసం 16ఎకరాలు ఇస్తే ప్రత్యామ్నాయంగా వ్యవసాయ భూమి ఇప్పిస్తామని ఒప్పించి యజమానులతో అంగీకార పత్రం(గిఫ్ట్ డీడ్) ఇప్పించేశామని ఇంతలో ఎన్నికలు రావడం పోటీలో ఉన్న మూర్ఖులు,వెధవలు రాజకీయంగా నన్ను ఎదుర్కొనలేక నేనేదో కబ్జా చేశానని దుష్ప్రచారం చేశానని ప్రచారం చేశారని అన్నారు.నేడు న్యాయస్థానం 30ఎకరాల 19గంటల భూమి యజమానులకు చెందుతుందని తీర్పు ఇవ్వడంతో ప్రగల్భాలు పలికిన నాయకులు ఎక్కడని నిరంజన్ రెడ్డి దుయ్యబట్టారు.

### భూసేకరణ పేరిట భారీ అవినీతికి,దోపిడికి కుట్ర.

30ఎకరాల 19 గుంటల భూమి ఎటువంటి పరిహారం ఎవరికి ఇవ్వకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని సంతకు వినియోగిస్తామని కుర్చీ వేసుకొని ఒక్క నెలలో ప్రహరీ గోడ కడతామని ప్రగల్భాలు పలికిన రండ,అసమర్థ నాయకులు న్యాయస్థాన తీర్పుతో ఖంగుతిని ప్రజల ముందు అభాసుపాలు అవుతామని భూసేకరణ పేరిట భారీ దోపిడికి తెరలేపారని నిరంజన్ రెడ్డి ఆరోపించారు. ఈ సమావేశములో వనం.రాములు, దిలీప్ రెడ్డి, కర్రెస్వామి,కౌన్సిలర్స్ సౌజన్య మన్యం,పెద్దింటి.వెంకటేష్,ఎం.రాజశేఖర్,విశ్వరూపం, ఎద్దుల.సాయి, గోపి, సహదేవుడు, శేఖర్ గౌడ్,వడ్డే. రమేష్, రామకృష్ణ,శంభు.రాము, రాములు,భారతి,మాధవ్ రెడ్డి,నరేష్,మొగిలన్న,అంజి, రాములు,పరమేశ్, అఖిల్,గిరి, వసంత్, సురేష్,శ్రీను,సోహెల్,మూర్తి, వేణు,ఉదయ్ పవన్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.